www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

బుధవారం 2, అక్టోబర్ 2024 పేజీలు : 6


## పూల పండుగకు వేళాయె..!

- ఎంగిలి పువ్వు బతుకమ్మతో మొదలు ...
- పుడమి మురిసే.. పూల జాతర బతుకమ్మ పండుగ..

### నేటి నుండే బతుకమ్మ సంబరాలు ...

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండగ తెలంగాణ ఆడపడుచులంతా సంబరంగా జరుపుకునే వేడుక బంధాలను అనుబంధాలను గుర్తు చేస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ ఇదో పూల పండగ ప్రకృతిని పూజించే పండుగ తొమ్మిది రోజులు పాటు ఆడి పాడి గౌరీదేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో

● ఖమ్మం/ వైరా (అక్షరంన్యూస్)

2లో



## వ్యవస్థలు.. నిర్వీర్యం!



మన సమాజంలో అవినీతిపై పోరాడేవారి సంఖ్య చాలా తక్కువ.పైగా జనాలు అవినీతిను సహించేందుకు అలవాటైపోయారు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఏదైనా పని ఉంటే, ఎంతో కొంత ముట్ట చేపాల్సి ఉంటుందని ఫిక్స్ అయిపోతారు.అవినీతి అనేది సమాజం లో ఓ భాగం అయి పోయింది. లంచం అడిగే వారికి కూడ ఎలాంటి ఫీలింగ్స్ ఉండవు, ఇచ్చే వారు మాత్రం కొంత తక్కువ చేయమని బతిమిలాడుకుంటారు,అంతే కానీ మొత్తానికి లంచం ఇవ్వం అని ఎదురు తిరిగే వారు చాలా తక్కువ. ఎవరైనా ముందుకు వచ్చి అవినీతి కు వ్యతిరేకంగా గళం ఎత్తే సాహసం చేస్తే. అదే అదనుగా ప్రముఖులందరూ వాటా కోసం ఎగబడతారు.తమ వాటా తమకు అందింధా లేదా అనేది ముఖ్యం. సమాజ ప్రముఖులు ఎవరు ఏమైతే మనకేంటి అనే ధోరణి కు అలవాటు పడిపోయారు. జనాలు ఎంతో కొంత నిజాయితీగా ఉండాలని కోరుకున్నాపరిస్తితుల ప్రభావం తో పాటు మన సిస్టెమ్ లోని లొసుగుల కారణంగా సమస్యలను కొని తెచ్చుకోవడం, ఎవరికీ ఇష్టం ఉండధు. గతం లో రాజకీయ అవినీతితో ప్రజలు అధికార యంత్రాంగాన్ని నమ్మారు. కాల క్రమేణా వారు కూడా అవినీతిపరులు కావటంతో న్యాయ వ్యవస్థ పై నమ్మకం పెంచుకున్నారు, చివరికి న్యాయవ్యవస్థ కూడా అవినీతిమయం కావటంతో ఇక జనాలకు అవినీతి పై ఎదురు తిరిగి ప్రశ్నించే ధైర్యం కూడ సన్న గిల్లింది. వ్యవస్థలు ఇలా మారడానికి రాజకీయ నాయకుల కృషి ఎంతో ఉంది. తమకు చట్టాలు, న్యాయ స్థానాలు అడ్డంకులుగా ఉండకూడదని, ఎవరికి తోచిన విధంగా వారు ప్రభుత్వ రంగ సంస్థల్లో తమ వారు ఉండేలా

● సుల్తానాబాద్ (పెద్దపల్లి జిల్లా), అక్షరం న్యూస్
(మహమ్మద్ యూసుఫ్ అలీ )

2లో..

- పెరిగి పోయిన రాజకీయ ప్రాభల్యం
- వేళ్లూనుకుని విస్తరిస్తున్న అవినీతి
- కామన్ మాన్' ఇంకా అయ్యా బాంచెన్' వరకే పరిమితం

## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలి

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 8 వరకు పైలెట్ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహణ..
- అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ విస్తరణ, నూతన యూ.డి.ఏ. ఏర్పాటు ప్రతిపాదనలు సమర్పించాలి
- ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి
- సజావుగా ధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు
- ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్.ఆర్.ఎస్, యూ.డి.ఏ. తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రి

వివరాలు 3 లో...



## రూ. 2.80 కోట్ల గంజాయి దహనం..

- ఖమ్మం డిప్యూటీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి పర్యవేక్షణలో 1120 కేజీల కేజీల గంజాయి దగ్ధం..

2లో



## తెలంగాణ పామ్ ఆయిల్ రైతులకు దసరా కానుక..

- రూ. 17,043 కు పెరిగిన పామాయిల్ గెలల ధర
- పామాయిల్ రైతుల కుటుంబాలలో ముందే వచ్చిన దసరా పండగ
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్):** పామాయిల్ రైతులకు అధిక ధరలను అందించి, రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును లాభసాటిగా చేసి కొత్త రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో, ముడిపామ్ ఆయిల్ పై దిగుమతి సుంకాన్ని తిరిగి విధించి దేశీయ పామ్ ఆయిల్ రైతులను ఆదుకొనేవిధంగా చర్యలను తీసుకోవాలని ఇటీవల మంత్రి తుమ్మల కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ గానికి కోరిన విషయం తెలిసిందే. ఇందుకనుగుణంగా, కేంద్రప్రభుత్వం ఇటీవల ముడి పామాయిల్ పై దిగుమతి సుంకాన్ని 5.5 % నుండి 27.5 % కు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. దీనివలన ముడిపామాయిల్ గెలల ధర రూ. 14,392 నుండి అమాంతం రూ. 2651 పెరిగి ప్రస్తుతం రూ. 17,043 చేరుకుంది. పెరిగిన ధరలు ఈ నెల నుంచే అమలులోకి రానున్నాయి. దీనివలన రైతులకు ఈ నెలలో అదనంగా రూ. 12 కోట్లు లబ్ధి చేకూరనుంది. గతంలో ముడిపామ్ ఆయిల్ దిగుమతిపై సుంకం ఎత్తివేయడం వలన ఆయిల్ పామ్ గెలల ధర తగ్గి రైతులు నిరాశ పడడమే కాకుండా, కొత్తగా ఆయిల్ పామ్ వైపు సాగు వేయాలనుకున్న రైతులపై ప్రతికూల ప్రభావం చూపించిందని మంత్రి పేర్కొన్నారు. ఇది దృష్టిలో ఉంచుకుని, ఇటీవల మన రాష్ట్రానికి విచ్చేసిన కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ కి ఈ విషయంపై మంత్రి వర్యులు తుమ్మలతో పాటు ఆయిల్ పామ్ రైతులు కూడా ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. మంత్రి చొరవతో సెప్టెంబర్ 13 న కేంద్ర ప్రభుత్వం ముడిపామ్ ఆయిల్ దిగుమతిపై సుంకాన్ని 5.5 % నుండి 27.5 % కు పెంచుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

2లో..

# పూల పండుగకు వేళాయె..!





(మొదటి పేజీ తరువాయి)

పూజించే తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబరం బతుకమ్మ పండుగ తొమ్మిది రోజులు పాటు సాగే పూల ఉత్సవం బతకమ్మ భాద్రపద అమావాస్యనాడు ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభమయ్యే సంబరాలు తొమ్మిది రోజులు పాటు సాగి సద్దుల బతుకమ్మ రోజు గౌరమ్మను సాగనంపడంతో ముగుస్తాయి ఈ తొమ్మిది రోజులు పాటు మహిళలు చేసే హడావుడి అంతా ఇంతా కాదు ప్రకృతి లభించే ప్రతి పువ్వు ఏరి కోరి తెచ్చి రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి నిత్యం గౌరీదేవిని తమ ఆటపాటలతో పూజిస్తారు అందరూ కలిసి సంతోషంగా పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలాడుతారు ఒకరు పాడుతుంటే మిగతా వారంతా వంత పాడుతారు ఎంగిలిపూలు బతుకమ్మతో ప్రారంభమయ్యే ఈ వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి పిత్ర అమావాస్య రోజు పెద్దలను పూజించుకుంటూ అదే సమయంలో బతుకమ్మలను పేర్చి మహిళలు సంబరాలు జరుపుకుంటారు

## బతుకమ్మ పూలకు ప్రత్యేకతలు లేన్నో

బతుకమ్మ పండగ జరుపుకోవడానికి ఉపయోగించే పూల కూడా ఒక విశేషం ఉంది ఔషధ గుణాలు ఉన్న పువ్వులను బతుకమ్మలుగా పేర్చడం కోసం ఉపయోగిస్తారు తంగేడు గునుగు బంతి చామంతి కట్ల సంపెంగ మోళ్ళ సీత జడలు రుద్రాక్ష పోక బంతి మల్లెమందారం మరువం పారిజాతం కమలం తామర గన్నేరు గుమ్మడి గులాబీ పట్టుకుచ్చుల పూలతో చక్కగా బతుకమ్మలను పేర్చి బతుకమ్మ సంబరాలు జరుపుకుంటారు బతుకమ్మ సంబరాల్లో భాగంగా మహిళలు చక్కగా ముస్తాబై అత్యంత భక్తిశ్రద్ధలతో తయారుచేసిన బతుకమ్మలను తీసుకొని ఆలయాల్లో వీధుల్లో అందరూ గుంపుగా కూడి సంబరాలు జరుపుకుంటారు చిన్న పెద్ద ముసలి ముతక తేడా లేకుండా ప్రతి ఒక్కరు ఈ సంబరాల్లో పాలుపంచుకుంటారు తెలంగాణ సంస్కృతిని తెలంగాణ గ్రామీణ జీవనాన్ని ప్రతిబింబించేలా జానపదాలను పాడుతూ ఈ పండుగ జరుపుకుంటారు

## తొమ్మిది రోజులు బతుకమ్మ వేడుకలు... నైవేద్యాలు

ఎంగిలిపూల బతుకమ్మగా మొదటి రోజు ఉదయం అత్యంత భక్తి శ్రద్ధలతో బతుకమ్మలను పేర్చి పూజిస్తారు అమ్మవారికి నైవేద్యంగా నువ్వులు బియ్యంపిండి నూకలు కలిపి ప్రసాదం తయారు చేస్తారు రెండోరోజు ఆశ్వీజ శుద్ధ పాడ్యమి నాడు అటుకుల బతుకమ్మను జరుపుకుంటారు అటుకులు పప్పు బెల్లంతో నైవేద్యం తయారుచేసి అమ్మవారికి నివేదిస్తారు మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ తో మహిళలు సంబరాలు చేసుకుంటారు ముద్దపప్పు పాలు బెల్లం తో నైవేద్యం తయారుచేసి గౌరీ దేవికి సమర్పిస్తారు నాలుగోవ రోజు నాను బియ్యంతో బతుకమ్మను జరుపుకుంటారు నానబెట్టిన బియ్యం బెల్లం పాలు కలిపి నైవేద్యం తయారుచేసి అమ్మవారికి నీవేదించి వేడుక చేసుకుంటారు నీకు ఐదో రోజు అట్ల బతకమ్మ జరుపుకుంటారు. ఈరోజు అమ్మవారికి అట్లను దోశలను పెట్టి పూజిస్తారు ఆరో రోజు బతుకమ్మను జరుపుకోరు ఆరోజు అలిగిన బతుకమ్మ పేరుతో సంబరాలుకు దూరంగా ఉంటారు. మళ్లీ ఏడో రోజు వేపకాయల బతుకమ్మతో వేడుక చేసుకుంటా రు. వేప పండ్ల లా బియ్యప్పిండిని చుట్టి వాటిని బాగా వేయించి వాటిని నైవేద్యంగా సమర్పిస్తారు. ఎనిమిదో రోజు వెన్నముద్దుల బతుకమ్మతో సంబరాలు జరుపుకుంటారు 8వ రోజు వెన్న నువ్వులు బెల్లం కలిపి నైవేద్యంగా తయారు చేసే అమ్మవారికి నీవేదిస్తారు తొమ్మిదో రోజు చివరగా అత్యంత ముఖ్యమైన సద్దుల బతుకమ్మ జరుపుకుంటారు ఆశ్వీజ శుద్ధ దశమి అంటే దుర్గాష్టమి నాడు ఐదు రకాల నైవేద్యాలతో సద్దుల బతుకమ్మను గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకుంటారు సద్దుల బతుకమ్మ రోజు అమ్మవారికి నైవేద్యంగా పెరుగన్నం చింతపండు పులిహోర నిమ్మకాయ అన్నం కొబ్బరి అన్నం నువ్వులు అన్నం తయారు చేసి అమ్మవారికి నివేదిస్తారు ఈ తొమ్మిది రోజులు అమ్మవారికి నైవేద్యం పెట్టే వాటిలో రకరకాల త్రుణ ధాన్యాలు వినియోగిస్తారు

## బతుకమ్మను పేర్చే విధానం మహిళల ఆట నిమజ్జనం

రాగు పెళ్లెం లో తంగేడు ఆకుల అమర్చి వాటి పై తంగేడు పూలు కట్టలు పేర్చి మధ్య మధ్యలో ఇతర పూలను వినియోగిస్తూ కలర్ ఫుల్ గా బతకమును పేరుస్తారు ముఖ్యంగా బతుకమ్మ పేర్చడానికి తంగేడు గునుగు కట్ల పూలను ఎక్కువగా ఉపయోగిస్తారు పువ్వులతో చక్కగా బతుకమ్మను త్రికోణకారంలో పేర్చి దానిపై పసుపుతో గౌరమ్మను తయారు చేసి పెడతారు ఇలా తయారుచేసిన బతుకమ్మను దైవంగా పూజిస్తారు సాయంత్రం సమయంలో అందరూ తమ బతుకమ్మలను తీసుకొని ఒకచోట చేరి ఆడి పాడి ఆపై బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేస్తారు అమ్మవారికి నైవేద్యంగా పెట్టిన ప్రసాదాలను మహిళలు ఒకరికొకరు పంచుకుంటారు ఇస్తినమ్మ వాయనం పుచ్చుకుంటే నమ్మ వాయునం అంటూ పళ్ళెంలో తెచ్చిన నీళ్లతో వాయినాలు ఇచ్చి పుచ్చుకుంటారు. ఈ ఊరు ఆ ఊరు అన్న తేడా లేకుండా రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు అంబురాన్ని తాకుతాయి. మహిళలు పట్టు చీరలు కట్టుకొని పుత్తడి బొమ్మలా ముస్తాబై సద్దుల బతుకమ్మను జరుపుకుంటారు పేద ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు ఒక చోట చేరి ఆడి పాడి సంతోషంగా గడుపుతారు

## ఆచారాలు సాంప్రదాయాలు ప్రతిబింబించేలా బతుకమ్మ పాటలు

ఆచారాలు సాంప్రదాయాలు పద్ధతులు తెలిపేలా బతుకమ్మ పాటలను పాడుతారు బతుకమ్మ పాటల్లో పురాణ ఇతిహాస కథలు మొదలుకొని తెలంగాణ వీరుల కథలు జానపద ఇతివృత్తాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా బతకమ్మ పాటల్లో తెలంగాణ సంస్కృతి ప్రతిబింబిస్తుంది బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ పాడే పాటలు మొదలుకొని ఒకేసి పువ్వేసి చందమామ ఒక జాములాయే చందమామ అంటూ ఆటపాటలు మహిళల నోటి నుండి జాలు వార తాయి. ఇంత చక్కని అందరు సమిష్టిగా జరుపుకునే అందమైన అద్భుతమైన పండగ ఒకటే అని చెప్పటం తెలంగాణకే గర్వకారణం.

# వ్యవస్థలు.. నిర్వీర్యం!

(మొదటి పేజీ తరువాయి)





పర్యవసానంగా సంస్థలన్నీ పెత్తందారులకు, పాలకులకు అనుకూలంగా మారిపోయాయి. కొద్దో గొప్పో నిజాయితీ గా ఉన్న వారి కారణంగానే కొంత వరకు కొన్ని ప్రశ్నించే గొంతుకలకు న్యాయం లభిస్తుంది. పాలకులు, అధికార యంత్రాంగం చట్ట వ్యవస్థలను తమ పరిధి లోకి తెచ్చుకున్నారు. కామన్ మాన్' ఏమి చేయలేని పరిస్తితులను నెలకొల్పారు. రాజకీయ పరపతి లేకుండా వ్యక్తిగతంగా ప్రస్తుత సిస్టమ్ కు ఎదురొడ్డి గెలువడం అసలు సాధ్యామయ్యే పని కాదు. ఒక పార్టీకు వ్యతిరేకంగా నిలబడిందని ప్రముఖ రెజ్లర్ వినేష్ ఫోగత్ తో జరిగింధి ఏమిటో అందరూ చూశారు. ఇరోమ్ షర్మిల మణిపూర్ రాజధాని ఇంఫాల్ సమీపంలోని గ్రామంలోని బస్టాప్ వద్ద పారామిలటరీ అస్సాం రైఫిల్స్ బెటాలియన్ 10 మంది పౌరులను చంపిన ఘటన పై స్పందించి సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టం, 1958 రద్దు కోసం 16 సంవతరాలు నిరాహార దీక్ష చేసిన తరువాత కూడ అధికార యంత్రాంగం స్పందించ లేధు. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే, పాలక వర్గానికి ఎదురు తిరిగి పోరాటం చేస్తే. జరిగేది ఏమి లేధు. ఎందుకంటే సంస్థల్లో రాజకీయ పెత్తనం నడుస్తుంది. న్యాయం, అన్యాయం అనేది రాజకీయ వర్గం మాత్రమే గుర్తిస్తుంది. రాజకీయ లబ్ది,ఎక్కడుంధో అటువైపే పార్టీలు మొగ్గు చూపుతాయి. సంస్థలన్నీ రాజకీకరణం అయి పోయాయి. బంధు ప్రీతి, కుల,మత ప్రీతి, ఇలా ఎవరికి వచ్చినట్లు వారు సంస్తలను వారి కర్తవ్యాలను నిర్వీర్యం చేస్తున్నారు. ఈ తంతంగానికి అడ్డు కట్ట వేయడం చాలా అవసరం. రాష్టం మొత్తంలో ఆయా నియోజకవర్గ పరిధి లోని ఎమ్మెల్యే ఇష్టానికి విరుద్ధంగా ఏ ఒక్క వ్యవస్థ కూడ స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోలేవు. వ్యవస్థలు అలా బలహీన పర్చబడ్డాయి. ఇదొక విష వృక్షం వేళ్లూనుకుని సమాజం లో వేఘంగా విస్తరిస్తూనే ఉంది. ప్రస్తుతం హైద్రాబాద్ లో జరుగుతున్నదేమిటి. ? బడా బాబుల మోసాలకు బలయిన అమాయక ప్రజల ఆక్రందనలు. వర్షపు నీటితో పాటు, వరదలు ముంచెత్తే ప్రమాదముందని, ప్రబుత్వం తీసుకున్ననిర్ణయానికి సామాన్య ప్రజలు నష్ట పోతున్నారు, నిషేదిత స్థలాలను ఆక్రమించుకోవడం, వాటిని ప్లాట్లు గా మార్చి అమ్ముకోవడం,అనుమతులు పొందడం,ఇవన్నీ నాయకులు,అధికారుల ప్రమేయం లేకుండా జరిగే పనులు కావు. అందుకు భారీ ముడుపులు కూడ అందుకుని ఉంటారు. భూ ఆక్రమణలు కేవలం హైదరబాద్ కె పరిమితం కాలేధు, నాళాలు, చెరువులు,దేవాలయ భూములు, శ్మశాన వాటికల భూములు ఇలా చెప్పుకుంటే లీస్ట్ పెద్దగానే ఉంది. సుల్తానాబాద్ లాంటి చిన్న పట్టణం కూడ ఇలాంటి ఖబ్జాలకు ఆక్రమణ లకు మినహాయింపు గా లేదు. నాళాలు,కుదించబడ్డాయి,చెరువులు కూడ తమ అసలు వైశాల్యన్ని కోల్పోయాయి. ప్రబుత్వం ఈ లెక్కలన్నీ తేల్చాలి. ఏవి తల్లీ నిరుడు కురిసిన హిమసమూహములు." అని ఆక్రోశించాడు మహాకవి శ్రీశ్రీ. వర్తమాన రాజకీయ చిత్ర విచిత్రాలను గమనిస్తోంటే 'ఏవి తండ్రీ నాడు ఎరిగిన నైతికత సిద్ధాంతాలు' అంటూ ఆవేదన కలుగుతుంది. ఆఖరికి ఈ సమస్యలన్నిటికీ సమాధానం కూడా కామన్ మాన్ దగ్గరే ఉంది. అదే సరైన నాయకుడిని ఎన్నుకోవడం. అదొక్కటే సవాలక్ష సవాళ్ళకు జవాబు.

# తెలంగాణ పామ్ ఆయిల్ రైతులకు దసరా కానుక ..

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం రాష్టంలో 44,444 ఎకరాల పామ్ ఆయిల్ తోటల నుండి సాలీన 2.80 లక్షల టన్నుల ఆయిల్ పామ్ గెలల దిగుబడి రావడం జరుగుతుంది.. ఈ ధరల పెరుగుదల వలన 9,366 మంది ఆయిల్ పామ్ రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. పామ్ ఆయిల్ దిగుమతిపై భారత ప్రభుత్వానికి సంవత్సరానికి 80 వేల కోట్ల రూపాయల విదేశిమారక ద్రవ్యం ఖర్చవుతుందని, దిగుమతి సుంకాలు విధించడం వలన దేశంలోని పామ్ ఆయిల్ రైతులు, ముఖ్యంగా తెలంగాణ పామ్ ఆయిల్ రైతులు ప్రయోజనం పొందుతారని, అంతేకాకుండా గెలల ధరల పెరుగుదల వలన నూతనంగా రైతులు పామ్ ఆయిల్ వైపు మొగ్గు చూపే అవకాశం ఏర్పడనుందని మంత్రివర్యులు పేర్కొన్నారు.



తెలంగాణ ప్రభుత్వం (31) జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేపట్టేందుకు (14) కంపెనీలకు అనుమతులివ్వడం జరిగిందని, ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో సుమారు 2.23 లక్షల ఎకరాలను ఆయిల్ పామ్ సాగు కిందకు తీసుకురావడమైందన్నారు.

పెరిగిన ధరల నేపథ్యంలో రాష్ట్రంలో చాలా మంది రైతులు పామాయిల్ సాగు వైపు చూసే అవకాశం ఉందని, కావునా ఆయిల్ పాం కంపెనీలు ఇందుకోసం సన్నద్ధం కావాలని మంత్రిగారు కోరారు. పామ్ ఆయిల్ సాగు చేయాలనుకునే రైతుల కోసం పామాయిల్ మొక్కలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

పామాయిల్ రైతుల సంక్షేమం, ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎళ్లవేలలా కృషి చేస్తుందని, ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

# రూ. 2.80 కోట్ల గంజాయి దహనం..

**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 1 (అక్షరంన్యూస్):** ఖమ్మం జి ల్లాలోని ఆరు ఎక్సైజ్ పోలీషన్ల పరిధిలో 72 కేసుల్లో పట్టుకున్న 1120 కేజీల గంజాయిని ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి పర్యవేక్షణలో మంగళవారం దాహనం చేశారు. ప్రభుత్వ అనుమతి కలిగిన %ూాఽం% కన్సల్టింగ్ లిమిటేడ్ గోపాలపేట తల్లాడ మండలంలో దాహనం చేశారు. ఖమ్మం, 1, 2, నేల కొండపల్లి , వైరా, మధిర, సత్తుపత్తి అబ్కారీ స్టేషన్ పరిధిలో 72 కేసుల్లో పట్టుబ డిన గంజాయిని దగ్ధం చేశారు. గంజాయి దగ్ధం కార్యక్రమంలో అసిస్టేంట్ కమిషనర్ గణేష్,ఏఈఎస్ వేణుగోపాల్‌రెడ్డి, పోలీస్ స్టేషన్ల సీఐలు పాల్గన్నారు. ఖమ్మం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 40 కేసుల్లో 484 కేజీల గంజాయి, ఖమ్మం 2 స్టేషన్‌లో 15 కేసుల్లో 170 కేజీలు, నేటలకొండపల్లి స్టేషన్‌లో ఒక కేసులో 140 కేజీలు, వైరా స్టేషన్‌లో ఆరు కేసుల్లో 90 కేజీలు, మధిర స్టేషన్ పరిధి లో 9 కేసుల్లో 224 కేజీలు, సత్తుపల్లిలో ఒక కేసులో 10 కేజీల గంజాయిని ఎక్సైజ్ తీసుకొని డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి పర్యవేక్షణలో గంజాయిని దహనం చేశారు.

# వయో వృద్ధులు తమ జీవిత అనుభవాలను యువతరానికి అందించాలి







**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- వృద్ధులతో ఎల్లప్పుడూ కృతజ్ఞతా పూర్వకంగా ఉండాలి..**
**- జిల్లా ఆసుపత్రిలో వయో వృద్ధులకు ప్రత్యేక విభాగం ఏర్పాటుకు చర్యలు..**
**- కలెక్టరేట్ లో వృద్ధుల సహాయార్థం అవసరమైన చర్యలు..**
**- సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి..**
**- అంతర్జాతీయ వయోవృద్ధుల, అంతర్జాతీయ బాలికల దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 1 (అక్షరంన్యూస్):** వయోవృద్ధులు తమ జీవిత అనుభవాలను యువతరానికి అందించాలని, యువత తమ ఇంట్లో ఉన్న వృద్ధులతో, పెద్దవాళ్లతో ఎల్లప్పుడూ మాట్లాడుతూ, వారి అనుభవాలను నేర్చుకోవాలని, నేటి సమాజం ఈ స్థాయికి చేరుకునేందుకు దోహదపడిన వారికి యువత ఎల్లప్పుడూ కృతజ్ఞతాపూర్వకంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం స్థానిక టి.టి.డి.సి. సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ, ఖమ్మం జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రస్తుతం సమాజం కొంత నిలబడిందంటే దానికి కారణం నేటి వృద్ధులు, గత 40, 50 సంవత్సరాలుగా చేసిన కృషి, వేసిన పునాది కారణమని అన్నారు. నేడు దేశం ఆర్థికంగా, సామాజికంగా ఎదిగి ఈ స్థాయికి చేరుకోవడంలో భాగస్వామ్యం వహించిన వయో వృద్ధులను గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. వయో వృద్ధులతో నేటి యువత సమయం గడపాలని, మన తాత, అమ్మమ్మ, నానమ్మలతో గడిపే సమయం వల్ల మనకు మంచి పరిజ్ఞానం, జీవిత అనుభవాలు వస్తాయని, వృద్ధులకు సైతం మనం గడిపే సమయం చాలా ఉత్సాహం, సంతోషం కల్గిస్తాయని అన్నారు. వయో వృద్ధులకు ఉన్న అనుభవాలను యువతరానికి అందించాలని కలెక్టర్ కోరారు. కుటుంబ బంధాలను బలోపేతం చేయడానికి జిల్లాలో ప్రత్యేక కార్యక్రమం ప్రారంభిస్తున్నామని, జిల్లాలోని ప్రతి పాఠశాల, కళాశాలలో వారానికి ఒక రోజు రెస్పెక్ట్ ఫర్ ఎల్డర్స్ రోజుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వయో వృద్ధులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రత్యేక డాక్టర్లు, విభాగం కన్సల్టేషన్ సమయం ఏర్పాటు చేయబోతున్నామని, మరో 2 వారాలలో ప్రారంభిస్తామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేకంగా అటెండర్, వీల్ చైర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. సీనియర్ సిటిజన్స్, తమ హక్కులపై అవగాహన కల్గి ఉండాలని కలెక్టర్ అన్నారు. రాబోయే వారం దీనిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సీనియర్ సిటిజన్స్ చట్టం విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. సీనియర్ సిటిజన్స్ చట్టంపై వచ్చే కేసులను ఎప్పటికప్పుడు సకాలంలో డిస్పోస్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికలతో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేసి మాట్లాడుతూ, గతంలో ఆడపిల్లలు విద్యకు దూరంగా ఉండేవారని, నేటి సమాజంలో మహిళలు పీజి, డాక్టరేట్ వంటి ఉన్నత స్థాయి చదువులు చదువుతూ అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ఈ మార్పుకు కారణమైన మన పెద్దలకు, వృద్ధులకు ధన్యవాదాలు తెలపాలని అన్నారు. నేటి బాలికలు అందుబాటులో ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే.రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై పోలీసులు, రెవెన్యూ శాఖ అధికారులకు సంయుక్తంగా అవగాహన కల్పిస్తామని, సీనియర్ సిటిజన్ కేసులు వచ్చినపుడు ఎలా డీల్ చేయాలి, ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. సంవత్సరం లోపు కనీసం 50 మంది వృద్ధులకు ఉపయోగంగా,ఆహ్లాదంగా ఉండే విధంగా ఓల్డేజ్ హెూం నిర్మిస్తామని అన్నారు. అంతకుముందు జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ద్వారా గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల వివరాలను, వృద్ధులకు చట్టాలపై సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు వివరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు చట్టాలలో చేయవలసిన మార్పులపై, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలను సభా దృష్టికి తీసుకొని వచ్చారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ 10 మందిని జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రాంగోపాల్ రెడ్డి, జిల్లా సీనియర్ సిటిజన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు వి. చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి జనార్దన్, వయోవృద్ధులు, వయోవృద్ధుల ఆశ్రమాలు నిర్వహించు నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలి

**ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 1 (అక్షరంన్యూస్):** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్థ వంతంగా అమలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్లతో, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమీక్షలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డా.పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలుపై తదితర అంశాలను ఐటీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం ఉన్నతాధికారులు రాజస్థాన్, మహారాష్ట్ర, హర్యానా, కర్ణాటక, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటించి, ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పన, వీటి వల్ల వచ్చే ఫలితాలపై నివేదిక అందించారని తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2 గ్రామ పంచాయతీలు లేదా 1 గ్రామ పంచాయతీ, 1 డివిజన్ తీసుకుని పైలెట్ విధానం ద్వారా ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు చేయాలని అన్నారు. అక్టోబర్ 3న ఫ్యామిలీ డిజిటల్ కార్డు ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని, అక్టోబర్ 8న సాయంత్రం నాటికి పైలెట్ మోడ్ లో వివరాలతో నివేదిక అందించాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ అమలులో వచ్చే లోపాలను సవరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి కార్యక్రమానికి ఈ కార్డు కీలకం అవుతుందని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పర్యవేక్షణకు ఉమ్మడి జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించామని, డిజిటల్ కార్డులో వివరాల నమోదుకు సంబంధించి ఐటీ పరమైన అంశాల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు నిపుణులు కేటాయిస్తామని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు కంప్యూటర్ లో నమోదు చేయాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులో జారీలో ఎదురయ్యే ఇబ్బందులను పైలెట్ ప్రాజెక్టుల ద్వారా తెలుసుకొని వాటిని సవరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. సంబంధించి ఆశించిన మేర ఫలితం రాలేదని, ప్రభుత్వం పాలసీ పరమైన నిర్ణయం తీసుకుని 3 నెలలు గడిచిందని, ఇప్పటికీ దరఖాస్తుల పరిష్కారం చేయకపోవడానికి గల కారణాలను తెలియజేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులకు సంబంధించి అర్హులను మాత్రమే ఆమోదించాలని అన్నారు. జిహెచ్ఎంసి కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దసరా కంటే ముందు లబ్ధిదారులను ఫైనల్ చేయాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఇంఛార్జి మంత్రి చైర్మన్, కలెక్టర్ కన్వీనర్ గా కమిటీ ఏర్పాటు చేసుకొని లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి సన్న వడ్ల కొనుగోలు సందర్భంగా ప్రభుత్వ మార్గదర్శకాలను పకడ్బందీగా పాటించాలని, ప్రస్తుతం కొనుగోలు చేస్తున్న సన్న వడ్లను బియ్యంగా మార్చి జనవరి మాసం నుంచి సన్న బియ్యం రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేస్తామని, నాణ్యత అంశంలో ఎక్కడా రాజీ పడవద్దని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిలి మాట్లాడుతూ, కుటుంబంలో ఉన్న మహిళ పేరు మీద ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. ఒక వ్యక్తి ఒకే కుటుంబంలో ఉండే విధంగా ఫ్యామిలీ కార్డుల రూపకల్పన ఉండాలని, రెండు కార్డులలో ఒకరి పేరు రావద్దని అన్నారు. అక్టోబర్ 3 నుంచి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 2 ప్రాంతాలను పైలెట్ క్రింద ఎంపిక చేసుకొని ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు చేయాలని, దీనికోసం అర్బన్ ప్రాంతాల్లో ఆర్.డి.ఓ, రూరల్ ప్రాంతాల్లో జోనల్ కమిషనర్ స్థాయిని గుర్తించి వారి పర్యవేక్షణలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలు కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 8 వరకు ఫ్యామిలీ డిజిటల్ కార్డు వివరాలు సేకరణ పూర్తి కావాలని, దీనికి అనుగుణంగా గ్రామాలు, పట్టణ వార్డు లోని కుటుంబాల సంఖ్య ఆధారంగా అవసరమైన బృందాలను ఏర్పాటు చేసుకోవాలనీ సీఎస్ కలెక్టర్ కు సూచించారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసిన గ్రామాలు డివిజన్ నుంచి ప్రతి కుటుంబం వివరాలు సేకరించి వివరాల నమోదు చేయాలని అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రతి కుటుంబానికి రావాలని, ఆదాయ పరిమితి తో సంబంధం లేదని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ విస్తరణ, నూతన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీరూపకల్పనకు ప్రతిపాదనలు సమగ్ర సమాచారంతో అందించాలని సీఎస్ జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో ఏజెన్సీ ఏరియాలను కలుప వద్దని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. పెండింగ్ దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అర్హులైన లేఔట్ క్రమబద్ధీకరణ పూర్తి చేయాలని అన్నారు. లేఔట్ క్రమబద్ధీకరణ సమయంలో చెరువుల బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్. పరిధిలో ఉంటే క్రమబద్ధీకరణ చేయవద్దని, దీనికి సంబంధించి నీటి పారుదల శాఖ అధికారుల మద్దతు తీసుకోవాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎస్.డి.ఆర్.ఎఫ్. మార్గదర్శకాల ప్రకారం మరమ్మత్తుకు గురైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, కమ్యూనిటీ భవనాలు మొదలగు భవనాల వివరాలు పకడ్బందీగా అందజేయాలని, ఆ వివరాల ప్రకారం బడ్జెట్ విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే చర్యలు తీసుకునేందుకు విడుదల చేసిన నిధులను పరిహారం అందించేందుకు, అత్యవసర మరమ్మత్తు పనులు చేపట్టేందుకు, ప్రజా సంచార ప్రదేశాల్లో చెత్త తొలగింపుకు, త్రాగునీటి పైప్ లైన్ పనుల పునరుద్ధరణ పనులకు వినియోగించాలని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ నుంచి సన్న వడ్లకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని అన్నారు. సన్న వడ్ల కొనుగోలుకు క్వింటాల్ కు 500 రూపాయలు అధికంగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సన్న ధాన్యం, దొడ్డు ధాన్యం కొనుగోలు కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. అక్టోబర్ 15 నాటికి పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి అవసరమైన మౌళిక వసతులను కల్పించాలని అన్నారు. సన్న వడ్ల గుర్తింపు ప్రభుత్వ మార్గదర్శకాలను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్లి మాట్లాడుతూ, ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ కోసం ఖమ్మం జిల్లాలో ఉన్న 5 నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని, అసెంబ్లీ నియోజకవర్గంలో కేటాయించిన బృందాలకు అవసరమైన అవగాహనను వెంటనే అందజేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు ఇళ్ల లక్ష్యాలను కేటాయించి ఉదయం, సాయంత్రం వారి పనితీరు పర్యవేక్షించాలని, ఇంటింటికి తిరిగి ఆఫ్ లైన్ లో పూర్తి వివరాలు సేకరించి సర్వే చేపట్టాలని, దీనికి తగిన విధంగా అవసరమైన బృందాలను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, మునిసిపల్ కమిషనర్లు రవిబాబు, వేణు, అహ్మద్ షఫీఉల్లా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షాన నిలిచే ప్రభుత్వం కాంగ్రెస్ సర్కారు

**- వరంగల్ ఎంపీ కడియం కావ్య**



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )అక్టోబరు 01:** పేద ప్రజలకు అండగా నిలువడంతో పాటు వారి సంక్షేమమే సర్కారు లక్ష్యమని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో మంగళవారం జరిగిన రఘునాథపల్లి మండలంతో పాటు లింగాలఘణపురం మండలంలోని 83 మందికి కళ్యాణలక్ష్మి, 13 మంది లబ్దిదారులకు రూ.4.36 లక్షల విలువైనముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులతో పాటు విద్యుత్తు శాఖ ద్వారా ప్రమాదవశాత్తు మృతి చెందిన అయిదు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.5 లక్షల విలువైన చెక్కులను ఎంపీ కడియం కావ్యతో పాటు స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్యతో పాటు ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే సర్కారు లక్ష్యమని, అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, ఈ

నెల 3వ తేది నుండి కొత్త రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు.దసరా పండుగ నాటికి అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇం దిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందని, నియోజకవర్గ ప్రజల అందరి సహకారంతో నియోజకవర్గాన్ని సంపూర్ణ అభివృద్ధి చేయడానికి అంకిత భావంతో కృషి చేస్తామని అన్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్న పేద ప్రజల సంక్షేమానికి ఎలాంటి ఆటంకం కలుగకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కష్టతరమైనప్పటికి గ్యారెంటీ పథకాలను సంపూర్ణ స్థాయిలో అమలు చేయడం ప్రజల పట్ల ఆయనకు గల చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, తహసీల్దార్ మోహ్సిన్ ముఖ్తబ, ఎంపీడివో శ్రీనివాసులు. మారజోడు రాంబాబు, కోళ్ల రవిగౌడ్, గాదె మహేందర్ రెడ్డి, రంగోజు ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# టీపీటీఎఫ్ గార్ల మండల నూతన కమిటీ అధ్యక్షునిగా పాపావత్ యాదగిరి






**మహబూబాబాద్ /గార్ల /అక్టోబర్1/అక్షరం న్యూస్:** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపిటీఎఫ్ )గార్ల మండల కౌన్సిల్, జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ గార్ల లో జరిగింది. ఈ సమావేశానికి మండల పూర్వ అధ్యక్షులు ఎస్. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి నివేదికను గుగులోతు బాలాజీ నాయక్ సమర్పించిన అనంతరం పాత మండల కమిటీని రద్దు పరిచారు. అనంతరం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ గార్ల మండల శాఖ నూతన అధ్యక్షునిగా పాపావత్ యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ బాలాజీ నాయక్ , జిల్లా కౌన్సిలర్ గా కొండ హనుమంతు, ఉపాధ్యక్షులుగా పి వెంకట్ రెడ్డి, కవిత, కార్యదర్శులుగా సంతు, రామనాథం, రమేష్ మహిళా కార్యదర్శిలుగా రోజారాణి, తిరుప, పార్వతి, కార్యవర్గ సభ్యులుగా సామ, ప్రవీణ్ ఆడిట్ కమిటీ సభ్యులుగా వెంకటస్వామి, గౌరవ సలహాదారులుగా శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, మీరా జిల్లా కౌన్సిలర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా కొమిరే ఉప్పలయ్య, పరిశీలకులుగా బలాస్టి రమేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పాపావత్ యాదగిరి, గుగులోత్ బాలాజీ నాయక్ లు మాట్లాడుతూ, సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దుపరిచి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్లో ఉన్న డిఏ లను వెంటనే విడుదల చేసి, నూతన పిఆర్సి ని అమలు చేయాలని, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ చేయడానికి విడుదల చేసిన జీవో నెంబర్ 25 ను సవరించాలని, ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చూసి, ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు.

# టియన్‌జిఓస్ ఆధ్వర్యంలో సభ్యత్వం నిర్వహణ



**మద్నూర్ / అక్టోబర్ 01 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** టి. యన్. జిఓస్ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో ఆయా శాఖలలో విధులు నిర్వహిస్తున్నటువంటి వారి యొక్క సభ్యత్వం నమోదు నిర్వహించడం జరిగింది. మంగళవారం రోజున టి. యన్. జిఓస్ సభ్యులు శ్రీనివాస్, అబ్దుల్ రజ్జాక్, శ్రీనివాస్ రెడ్డి, చిట్టం పల్లి రవి ఆయా షాకాలు బాన్సవాడ కేంద్రంలోని, ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, ఆయా శాఖలలో సభ్యత్వం నమోదు నిర్వహించడం జరిగింది. టి. యన్. జిఓస్ సభ్యత్వం నమోదు తో పాటు ఉద్యోగాల యొక్క సమస్యలు, వారి యొక్క హక్కులను ప్రభుత్వం దృష్టికి తీసుకోవెల్లి ఉద్యోగస్థులకు సహాకారాలు అందించడం జరుగుతుందని బాన్సువాడ టి. యన్. జిఓస్ సభ్యులు తెలిపారు.

## అత్యాచారయత్నం కేసులో 2.1/2 సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా రూ.1000/-

జ్యోతి నగర్ అక్టోబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తేదీ :02-02-2020 రోజున గోదావరిఖని తిరుమల్ నగర్ కు చెందిన బాధిత మహిళ తన భర్త, చిన్న కొడుకు ఇంట్లో లేని సమయంలో తనకు వరుసకు మరుది అయిన బొద్దుల కిరణ్ %ం/శీ% రాయమల్లు 26%ఎతీం%, పద్మశాలి, కొత్తవాడ, వరంగల్ అను వ్యక్తి తనపై అత్యాచార యత్నం చేశాడని అతని నుండి తప్పించుకునే ప్రయత్నంలో బ్రొటనవేలు కొరికినాడు మరియు ఎడమ చెవి కి రక్త గాయమైనది అని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా దరఖాస్తు మేరకు అప్పటి ఇన్స్పెక్టర్ ఎ. మహేందర్ గారు సెక్షన్ 376 ,%తీ/ష 511 ఖూజ% ల ప్రకారం కేసు నమోదు చేయగా ఇన్స్పెక్టర్ పర్స రమేష్ దర్యాప్తు చేసి దర్యాప్తు నివేదిక కోర్టులో దాఖలు చేయడం జరిగింది. కోర్టు లైజన్ ఆఫీసర్ హెడ్ కాన్స్టేబుల్ కొత్త కొండా శంకర్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి టి. జ్యోతి రెడ్డి అదనపు జిల్లా %డ% సెషన్స్ కోర్టు గోదావరిఖని గారు సాక్షులను విచారించి నేరం రుజువు చేయగా అడిషనల్ జిల్లా సెషన్ కోర్టు గోదావరిఖని గౌరవ న్యాయమూర్తి టి. శ్రీనివాస్ నిందితునికి 2.1/2 సంవత్సరాల జైలు శిక్ష, మరియు రూ, 1000/- వేల జరిమానా విధించడం జరిగింది.నిందితునికి శిక్ష విధించడంలో కృషిచేసిన గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, కోర్టు డ్యూటీ ఆఫీసర్ శంకర్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఏం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి గారు, పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్ గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్ అభినందించారు.

## పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 1/అక్షరంన్యూస్:** దసరా సెలవుల నేపథ్యం లో మంగళవారం ప్రభుత్వ ప్రైవేటు పాఠ శాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగానిర్వహించారు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంతో పాటు వివిధ గ్రామాల పాఠశాల ల్లో బతుకమ్మ సంబరాలను విద్యార్థినిలు మహిళ ఉపాధ్యాయులు కన్నుల పండుగ గా నిర్వహించారు విద్యార్థినిలు మహిళ ఉపాధ్యాయులు వివిధరకాల పుష్పాలతో బతుకమ్మలను సర్వాంగ సుందరంగా త యారు చేశారు ఆటపాటలతో ఆడి బతు కమ్మలను నిమజ్జనం చేశారుఎల్లారెడ్డి ప ట్టణ కేంద్రానికి సమీపంలో ఉన్న జీవధాన్ హైస్కూల్ తో పాటు గండిమాసానిపేట ప్రా థమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాల ను ఘనంగా నిర్వహించారుఈకార్యక్రమం లో వివిధ పాఠశాలలకుచెందిన ఉపాధ్యా యురాలువిద్యార్థినిలుపాల్గొన్నారు

## జిల్లా ఉత్తమరక్త దాతగా ముహమ్మద్ జమీల్ అహ్మద్




**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/అక్టోబర్ 1/అక్షరంన్యూస్:** కామారెడ్డి జిల్లా ఉత్తమ రక్త దాతగాఎల్లారెడ్డిపట్టణకేంద్రానికిచెందిన మొహమ్మద్ జమీల్ అహ్మద్ అవార్డును అందుకున్నారు తాడ్వాయి మండల కేం ద్రంలోని సంగోజీవాడి ప్రాథమికోన్నత పాఠ శాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వ హిస్తున్న ఆయన కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ డివిజనల్ సెక్రెటరీగా తన సేవలను అందిస్తున్నారు ఇప్పటివరకు 26సార్లు రక్త దానంచేస్తూ ఒకయూనిట్ ప్లాస్మా దానం చే యడమే కాకుండా ప్రమాదాలుజరిగిన సం దర్భాల్లో రక్తదానంచేస్తూ యువకులనుకూ డా రక్తదానానికి ప్రోత్సహిస్తున్నాడు ఉపా ధ్యాయ వృత్తితో పాటుసామాజిక సేవలో చురుకుగాపాల్గొనడానినీ గుర్తించి స్వచ్ఛం ద రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఆ యనకు మంగళవారం జిల్లా కేంద్రంలోని జి ల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కామారెడ్డి మెడి కల్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ రామ్ సింగ్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బన్సీలాల్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఫరీదా ల చేతుల మీదు గా ఆయనకు జిల్లా ఉత్తమరక్తదాతగా అ వా ర్డును అందజేశారు ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లాసభ్యులుఉపాధ్యాయు లు ఆసుపత్రిసిబ్బందితదితరులు పాల్గొ న్నారు

